# 340

"క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది" 2 కొరింథీ 5:14

పల్లవి:కృతజ్ఞతన్ తలవంచి - నాదు జీవము అర్పింతును
లేదే యిక నే యీవి యిల - అర్పింతును నన్నే నీకు

1. దూరమైతి నీ ప్రేమ మరచి - నే రేపితి నీ గాయముల్
దూరముగ నిక వెళ్ళ జాల - కూర్చుండెద నీ చెంతనే ॥కృత॥

2. ఆకర్షించె లోకాశలన్ని - లోక మహిమ నడ్డగించు
కోర్కెలన్ని క్రీస్తు ప్రేమకై - నిక్కముగా త్యజింతును॥కృత॥

3. తరముల నీ ప్రేమ నాకై - వర్ణింపను అశక్యము
నిరంతరము సేవించినను - తీర్చలేను నీ ఋణము ॥కృత॥

4. లోకముకై జీవించనింక - నీ కొరకై జీవింతును
నీ కర్పింపన్ నే వెనుదీయన్- ఈ కొద్ది నా జీవితము ॥కృత॥

5. చింతించితి గత పాపములకై - ఎంతో నేను యేడ్చుచుంటి
కృతజ్ఞతతో సమర్పింతును - బ్రతుకంతయు నీ సేవకై ॥కృత॥